www.prajavinikidi.com RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా వినికిడి తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి 8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -255 శుక్రవారం 29 నవంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## పిల్లల ఆహారంపై నిర్లక్ష్యం చేస్తే
# కఠిన చర్యలు

**ఫుడ్ పాయిజన్‌పై స్పందించిన సీఎం**

**తరచూ స్కూళ్లు, హాస్టళ్లను తనిఖీ చేయాలి : సీఎం రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్,నవంబర్ 28 ప్రజావినికిడి:
విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం అంచించాలని సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తరచూ స్కూళ్లు, గురుకులాలను తనిఖీ చేయాలన్నారు. వసతి గృహాల్లో ఆహార కల్తీకి బాధ్యులైనవారి వేటు వేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల స్కూళ్లలో ఉన్న విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి అలక్ష్యానికి తావు ఇవ్వవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారానికి సంబంధించి చోటుచేసుకుంటున్న ఘటనలపై ముఖ్యమంత్రి పలుమార్లు సమీక్షించారు.

మిగతా 2లో...

### సర్వేలో సీఎం వివరాలు నమోదు

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి వివరాలు నమోదు చేయించుకున్నారు. ఎన్యుమరేటర్‌లు, అధికారులు ఆయన వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వే పురోగతిపై సీఎం అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి స్పందన ఎలా ఉందని ఆరా తీశారు. హైదరాబాద్ పరిధిలో వీవీఐపీలు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధుల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వివరాలు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులు కచ్చితంగా సర్వేలో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

## పదో తరగతిలో ఇంటర్నల్
# మార్కుల విధానం రద్దు

**తెలంగాణలో పదో తరగతి మార్కుల విధానంలో కీలక మార్పులు**

**ప్రస్తుతం ఇంటర్నల్‌కు 20 మార్కులు**

**ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే అమలు చేయాలని నిర్ణయం**



హైదరాబాద్,నవంబర్ 28 ప్రజావినికిడి:
పదో తరగతి మార్కుల విధానంలో మార్పులు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కీలక మార్పులు చేసింది. ప్రస్తుతం పదో తరగతికి 20 ఇంటర్నల్ మార్కులు, 80 మార్కులకు ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇంటర్నల్ మార్కుల విధానాన్ని ప్రభుత్వం రద్దు చేసింది.ఇక నుంచి 100 మార్కులకు ఫైనల్ పరీక్షలు జరగనున్నాయి. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే ఈ కొత్త విధానాన్ని అమలు చేయనున్నారు. ఈ మేరకు విద్యాశాఖ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. విద్యార్థులకు 24 పేజీల ఆన్సర్ బుక్ లెట్స్ ఇవ్వాలని నిర్ణయించింది.

## ధరణి పెండింగ్ దరఖాస్తుల
# పరిష్కారానికి చర్యలు

**అదనపు కలెక్టర్, ఆర్డీవో స్థాయిల్లో దరఖాస్తుల పరిష్కారం**

**భూపరిపాలన విభాగం మార్గదర్శకాలు జారీ**

**సర్క్యులర్ జారీచచేసిన నవీన్ మిట్టల్**

హైదరాబాద్, నవంబర్ 28 ప్రజావినికిడి:
ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారి స్థాయిలో పరిష్కారం కావాల్సిన ధరణి సమస్యల కోసం సీసీఎల్ఏ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ సర్క్యులర్ జారీ చేశారు. ధరణి కమిటీ సూచనల మేరకు మార్గదర్శకాలను జారీ చేసినట్లు భూపరిపాలన విభాగం చీఫ్ కమిషనర్ వెల్లడించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28వ తేదీన సీసీఎల్ఏ ఇచ్చిన సర్క్యులర్‌కు లోబడి ఈ సమస్యలను పరిష్కారం చేయాలని స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ స్థాయిలో మ్యూటేషన్, పట్టాదార్ పాస్ బుక్స్, నాలా కన్‌వర్షన్, పట్టాదారు పాస్ పుస్తకంలో సవరణలు తదితరాలు ఉన్నట్లు వివరించారు. అందులో పట్టాదారు పాస్ పుస్తకంలో పేరు మార్చేటప్పుడు కచ్చితంగా మార్గదర్శకాలను అనుసరించాలన్నారు.తహసీల్దార్ దరఖాస్తులను పరిశీలన చేసి ఆర్డీవోకు పంపాల్సి ఉంటుంది. అదేవిధంగా ఎమ్మార్వో దగ్గర నుంచి వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి అదనపు కలెక్టర్‌కు ఆర్డీవో అప్‌లోడ్ చేయాలని సూచించారు. తహసీల్దార్, ఆర్డీవోల పరిశీలన తరువాత తనకు వచ్చిన ధరఖాస్తులను సంపూర్ణంగా పరిశీలించి ఆమోదం తెలియచేయడంకాని, తిరస్కరించడం కానీ చేయాలని స్పష్టం చేశారు.అయితే దరఖాస్తు తిరస్కరణ చేసినట్లయితే ఏ కారణం చేత చేస్తున్నారో స్పష్టం చేయాలన్నారు. ఆర్డీవో స్థాయిలో పరిష్కరించాల్సిన అంశాలకు సంబంధించిన పెండింగ్ నాళా, డిజిటల్ సైన్ తదితర వాటిని పరిష్కారం చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆ సర్క్యులర్‌లో అధికారులకు సూచించారు.

# కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ

**రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయనున్నట్లు రైల్వే శాఖ వెల్లడి**

**ఓవర్ హాలింగ్ వర్క్ షాప్‌ను మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌గా అప్ గ్రేడ్**

**ఎల్‌హెచ్‌బీ, ఈఎంయూ కోచ్‌ల తయారీకి అనుగుణంగా యూనిట్**




2లో.

# జార్ఖండ్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన హేమంత్ సోరెన్

**14వ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన సోరెన్**

**ప్రమాణం చేయించిన గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్**

**కార్యక్రమానికి హాజరైన కూటమి నేతలు**



2లో.



## ఫుడ్‌పాయిజన్‌పై
# టాస్క్‌ఫోర్స్

హైదరాబాద్, నవంబర్ 28 ప్రజావినికిడి:
రాష్ట్రంలోని గురుకులాల్లో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. బీఆర్ఎస్ పోరాటానికి తలొగ్గిన రేవంత్ సర్కార్.. ఫుడ్ పాయిజన్ కేసులకు సంబంధించి కారణాలను తేల్చేందుకు టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. టాస్క్‌ఫోర్స్ కమిటీలో ఫుడ్ సేఫ్టీ కమిషనర్, అదనపు డైరెక్టర్, జిల్లా స్థాయి అధికారి ఉండనున్నారు. వీళ్లు గురుకులాలు, హాస్టళ్లు, అంగన్‌వాడీలు, ఆస్పత్రుల్లోని ఆహార భద్రతను పర్యవేక్షించనున్నారు. ఫుడ్ పాయిజన్ జరిగినప్పుడు కారణాలు తేల్చి, బాధ్యులను గుర్తించనున్నారు. టాస్క్‌ఫోర్స్‌తో పాటు రాష్ట్రంలోని గురుకులాల్లో ఫుడ్ సేఫ్టీ కమిటీలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కమిటీలో హెడ్ మాస్టర్, ఇద్దరు పాఠశాల సిబ్బంది ఉండనున్నారు. ఈ కమిటీ వంట చేసే ముందు కిచెన్‌ను పరిశీలించి పరిశుభ్రతను నిర్ధారించాల్సి ఉంటుంది. అలాగే ఫుడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు భోజనం రుచి చూసిన తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలి.

మిగతాది 2లో...

## రుణమాఫీ పేరుతో
# పంగనామాలు

- రైతు భరోసాకు ఎగనామం
- పంటల కొనుగోళ్లకు శఠగోపం
- ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఎగవేత
- దిలావర్‌పూర్‌లో దమనకాండ సృష్టించిన ప్రభుత్వం
- రామన్నపేటను రావణకాష్టం చేసింది
- లగచర్ల రైతులను జైలుపాలు చేసింది
- రైతులకు కాంగ్రెస్ ఏమీ చేసిందని రైతు పండుగ?
- అల్లుడి కళ్లలో ఆనందం చూసినందుకా?
- కాంగ్రెస్ రైతు పండుగపై కేటీఆర్ ఆగ్రహం



హైదరాబాద్, నవంబర్ 28 ప్రజావినికిడి:
రైతులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చెయ్యలేదని బీఆర్ఎస్ లబోదిబోమంటుంటే.. కాంగ్రెస్ మాత్రం రైతు పండుగను 3 రోజులు చేసేందుకు భారీ ప్లాన్ వేసింది. లక్షల మంది రైతుల్ని మహబూబ్‌నగర్ జిల్లాకి తరలించబోతోంది. ఇదే బీఆర్ఎస్‌కి నచ్చట్లేదు. రైతులకు కాంగ్రెస్ సర్కార్ ఏమీ చెయ్యకపోగా, రైతు పండుగ చెయ్యడమేంటని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నిస్తున్నారు.

మిగతాది 2లో...

# మరోసారి ఢిల్లీకి సీఎం

**నేడు ఏఐసీసీ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం**

హైదరాబాద్, నవంబర్ 28 ప్రజావినికిడి:
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లనున్నారు. ఈ నెల 29న ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సమావేశానికి ఏఐసీసీ పెద్దలు, పార్టీ అగ్రనేతలు, కాంగ్రెస్ పాలిత ముఖ్యమంత్రులు, ముఖ్యనేతలు హాజరు కానున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సీడబ్ల్యూసీ సమావేశానికి హాజరు కానున్నారు. ఇందుకోసం ఆయన ఢిల్లీకి వెళ్తున్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రి దామోదర రాజనర్సింహ కూడా ఈ సమావేశానికి హాజరవుతున్నారు.



# మూసీ ప్రాజెక్టుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం

## : హరీశ్‌రావు



హైదరాబాద్, నవంబర్ 28 ప్రజావినికిడి:
ప్రజలు, పార్లమెంటును సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని హరీశ్‌రావు ఆరోపించారు. ముఖ్యమంత్రి, మున్సిపల్ మంత్రి రేవంత్ రెడ్డే అని తెలిపారు. సంబంధిత శాఖ మంత్రి సంతకంతోనే పార్లమెంటుకు సమాధానం వెళ్తుందని పేర్కొన్నారు. అంటే ఆయనకు తెలిసి కూడా కేంద్రానికి తప్పుడు సమాచారం అందించారని మండిపడ్డారు. కొత్తగా ఇండ్లను కూల్చబోమని అంటున్నారని.. మరి కూల్చిన వాటి సంగతేంటని ప్రశ్నించారు. వాళ్లు అనుభవించిన క్షోభ సంగతి ఏంటని నిలదీశారు. హైడ్రా పేరిట పేదల ఇండ్లను కూల్చారని హరీశ్‌రావు తెలిపారు. చిన్న పాప పుస్తకాలు తెచ్చుకుంటా అంటే ఊరుకోకుండా.. ఇండ్లు కూల్చేశారని.. దీనికి ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. పరిహారం ఇచ్చినా సరే వారు పడిన బాధ పోదని అన్నారు. కట్టుబట్టలతో ఇండ్ల నుంచి బయటకు గెంటేశారని.. మూసీ విషయంలోనూ అదే పరిస్థితి నెలకొందన్నారు. కూలిన ఇండ్లకు నష్టపరిహారం ఎలా చెల్లిస్తావని ప్రశ్నించారు. దుందుడుకు చర్యలతో పేదల ఉసురు తీసుకుంటున్నావని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. రాష్ట్రం పరువు తీస్తున్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిహారం ఇచ్చేవరకు ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వదిలిపెట్టదని స్పష్టం చేశారు. 280 కుటుంబాల ఇండ్లను కూల్చేసినమని అంటున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఓల్డ్ మలక్‌పేట శంకర్‌నగర్‌లో ఒక ఇంట్లో 16 కుటుంబాలు ఉంటున్నాయని తెలిపారు. ఆ ఇల్లు కూల్చేసి, కేసీఆర్ కట్టించిన డబుల్ బెడ్రూం ఇల్లు ఇస్తే వాళ్లు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. మానవత్వంతో ఇండ్లు ఇస్తున్నామని పార్లమెంటుకు చెప్పారని.. మానవత్వంతో కాదు.. హక్కుగా ఇవ్వాలని చెప్పారు. ఇల్లు పొందడం నిర్వాసితుల రాజ్యాంగ హక్కు అని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గతంలో సోనియా గాంధీని బలి దేవత అన్నాడని.. ఇప్పుడు తల్లి అంటున్నాడని హరీశ్‌రావు విమర్శించారు. నిజంగా ఆమె మీద గౌరవం ఉంటే సోనియా గాంధీ తెచ్చిన భూసేకరణ చట్టం 2013ను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. మూసీ బాధితులకు పరిహారం విషయంలో పార్లమెంటుకు చెప్పిన అంశాలపై చర్చించేందుకు సిద్ధమని తెలిపారు. ఎక్కడికి రావాలో ముఖ్యమంత్రి చెప్పాలని సవాలు విసిరారు. బుల్డోజర్ ఎక్కించి చంపుతా, తొక్కుతా అంటూ ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం కాదని హరీశ్‌రావు అన్నారు. దీనికి ఎక్కడికి రావాలన్నా సిద్ధమేనని బహిరంగ చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. టీవీ చానల్‌కు వెళ్దామా.. సచివాలయానికి రావాలా అని అడిగారు. అఖిలపక్ష సమావేశం పెట్టాలని కేటీఆర్ చెప్పారని.. తాను కూడా చెప్పానని గుర్తుచేశారు. అఖిలపక్ష సమావేశం ఎందుకు పెట్టలేదని నిలదీశారు. పార్లమెంటును తప్పుదోవ పట్టిస్తున్నావని.. సోనియాగాంధీని తప్పుదోవ పట్టిస్తున్నావని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు.
మూసీ పునరుజ్జీవానికి తాము వ్యతిరేకం కాదని హరీశ్‌రావు తెలిపారు. మూసీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. మూసీ ముసుగులో రాష్ట్ర ప్రభుత్వ నిధులు కొల్లగొట్టడానికి వ్యతిరేకమని చెప్పారు. మూసీ ప్రాజెక్టు ప్రారంభించిందే కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. అవాసత్వాలు చెప్పడం మీద పార్లమెంటులో ప్రివిలేజ్ మోషన్ ఇస్తామని చెప్పారు. మూసీ పేదల పక్షాన న్యాయస్థానాలకు వెళ్తామని అన్నారు. చట్టం ప్రకారం ఆ పేదలకు సాయం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. మూసీ పేదల పక్షాన అసెంబ్లీలో కూడా పోరాడతామని స్పష్టం చేశారు. మూసీ బాధితులకు పూర్తిగా అండగా ఉంటామని.. పోరాటం చేస్తామని తెలిపారు.

# మేడారం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు

- ప్రత్యేకంగా మాస్టర్ ప్లాన్ రూపకల్పన
- గద్దెల ప్రాంగణం విస్తరణకు చర్యలు
- రహదారుల అభివృద్ధికి ప్రణాళిక
- రూ.17 కోట్లు కేటాయింపుకు అడుగులు
- గెస్ట్ హౌస్‌ల నిర్మాణాలకు సుముఖత
- మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం







హైదరాబాద్, నవంబర్ 28 ప్రజావినికిడి:
మేడారం.. ఎన్నో ప్రత్యేకతలు కలిగిన వన దేవతల క్షేత్రం. రెండేళ్లకోసారి జరిగే మహా జాతరతో వనం కిక్కిరిసిపోతుంది. ఇటీవల నిత్యం వేలాది మంది భక్తులు దర్శనానికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో మేడారం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ప్రత్యేకంగా మాస్టర్ ప్లాన్ రూపొందిచనుంది. మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర.. దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర. రెండేళ్లకోసారి జరిగే ఈ వనదేవతల జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. గతంలో కేవలం జాతర సమయంలోనే భక్తులు వచ్చేవారు. కానీ ఇప్పుడు నిత్యం వేల మంది అమ్మవార్ల దర్శనం కోసం వస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మేడారం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని నిర్ణయించింది. నాలుగు దశాబ్దాల కిందట దాతలు నిర్మించిన గద్దెల ప్రాంగణమే ఇప్పటికీ అందుబాటులో ఉంది. జాతరకు ముందు అప్పుడప్పుడు మార్పులు, చేర్పులు చేస్తున్నారు. కానీ శాశ్వతంగా అభివృద్ధి చేయడం లేదు. గద్దెల ప్రాంగణం వద్ద ఎలాంటి మార్పులు చేయకపోవడంతో.. జాతర సమయంలో భక్తుల నియంత్రణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఇప్పటికే మేడారం వెళ్లే రహదారుల అభివృద్ధికి రూ.17.50 కోట్లు, గెస్ట్ హౌస్‌ల నిర్మాణాలకు రూ.3.50 కోట్లు మంజూరు చేసి.. పనులు చేపట్టారు.తాజాగా.. వనదేవతల గద్దెల ప్రాంగణంలో భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందినట్లు అధికారులు చెబుతున్నారు.సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొనేందుకు పస్రా, చింతల్, కొండాయి, తాడ్వాయి మీదుగా మేడారంలో ప్రవేశించి.. గద్దెల ప్రాంగణానికి చేరుకొనేందుకు వీలుగా రోడ్ల నిర్మాణానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు.అమ్మవార్ల గద్దెల ప్రాంగణానికి చేరుకున్న తర్వాత.. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, విశ్రాంతి, ప్రశాంత దర్శనం రెండో ప్రాధాన్యతగా పనులు చేపట్టనున్నారు.దాదాపు ఎకరం స్థలంలో దేవతల గద్దెలు, ప్రాంగణం ఉంది. దీంతో భక్తుల దర్శనానికి గంటలకొద్దీ సమయం పడుతోంది. రాబోయే రోజుల్లో అన్నిరకాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని.. నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది. అయితే.. హడావుడిగా కాకుండా ప్రణాళికబద్ధంగా నిర్మించేందుకు మాస్టర్‌ప్లాన్ సిద్ధమవుతోంది. .మేడారం అభివృద్ధిపై మంత్రి సీతక్క స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇటీవల అధికారులతో సమీక్షించారు. గద్దెల ప్రాంగణం, మేడారం రోడ్ల విస్తరణకు శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. దేవతల దర్శనం, సౌకర్యాల కల్పనతో మేడారానికి మంచి పేరు తీసుకురావాలని ఆదేశించారు. మంత్రి సీతక్క ఆదేశాలతో మాస్టర్ ప్లాన్ రూపొందించడానికి సిద్ధంగా ఉన్నామని అధికారులు స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రైవేటు ఏజెన్సీ సేవలను వినియోగించుకోవాలని దేవాదాయశాఖ కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపారు. వాటికి అనుమతి రాగానే మాస్టర్ ప్లాన్ తయారు చేసి ప్రభుత్వానికి నివేదిస్తారు.

# తెలంగాణపై తుపాన్ ఎఫెక్ట్

## రాష్ట్రంలో 3 రోజులు భారీ వర్షాలు..! పలు జిల్లాలకు ఐఎండీ ఎల్లో హెచ్చరికలు



హైదరాబాద్‌నవంబర్ 28 ప్రజావినికిడి:
ఐఎండీ కీలక అలర్ట్ ఇచ్చింది. నేటినుంచి పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతాయని అంచనా వేసింది. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. నైరుతి బంగాళాఖాతంలోని తీవ్రవాయుగుండం నెమ్మదిగా కదులుతుంది. గడిచిన 6 గంటల్లో గంటకు 2 కిమీ వేగంతో కదులుతుందని ఐఎండీ తెలిపింది. చెన్నైకి 480 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది.రాగల 12 గంటల్లో శ్రీలంక తీరాన్ని దాటి ఉత్తర-వాయువ్య దిశగా పయనమవుతుందని అంచనా వేసింది.ఉదయంలోపు తుపానుగా మారే అవకాశం ఉందని ఐఎండీ వివరించింది. శనివారం (నవంబర్ 30వ తేదీ) ఉదయం ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి తీరాల సమీపంలో కారైకాల్ మరియు మహాబలిపురం మధ్య తీవ్ర వాయుగుండంగా తీరం దాటే అవకాశం ఉందని తాజా బులెటిన్ లో పేర్కొంది. ఈ ప్రభావంతో 3 రోజులు ఏపీలోని దక్షిణకోస్తాలో అక్కడక్కడ భారీ ర్షాలు,రాయలసీమలో శుక్ర,శనివారాల్లోఅక్కడక్కడ భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగిలినచోట్ల విస్తారంగా తేలికపాటి-మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది.శనివారం క్షిణకోస్తా,రాయలసీమలో కొన్నిచోట్ల భారీ-అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.మరోవైపు తెలంగాణకు ఐఎండీ కీలక అలర్ట్ ఇచ్చింది. తుఫాన్ ప్రభావంతో రేపట్నుంచి వర్షాలు కురిసే అవకాశం ఉంది. నేడు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఇక నవంబర్ 30వ తేదీన కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. డిసెంబర్ 1వ తేదీన తెలంగాణలోని భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి.డిసెంబర్ 2వ తేదీన తెలంగాణలోని భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ, జగనాం, సిద్ధిపేట జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. మళ్లీ డిసెంబర్ 3,4 తేదీల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఎలాంటి హెచ్చరికలు లేవని ఐఎండీ వివరించింది.

# పిల్లల ఆహారంపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

(మొదటి పేజి తరువాయి)
కలెక్టర్లు తరచూ పాఠశాలల, వసతిగృహాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలని.. అనంతరం అందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సీఎం ఆదేశించారు. పలుమార్లు ఆదేశాలు ఇచ్చినా పొరపాట్లు చోటుచేసుకుంటుండంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాసీనంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని ఉద్యోగాల నుంచి తొలగించేందుకు వెనుకాడమని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టడంతో పాటు వారికి పౌష్టికాహారం అందించేందుకు డైట్ చార్జీలు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. విద్యార్థుల విషయంలో తాము సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, బాధ్యులైన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. వసతిగృహాల్లో ఆహారం విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా పుకార్లు సృష్టించడంతో పాటు లేని వార్తలను ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని.. వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# ఫుడ్‌పాయిజన్‌పై టాస్క్‌ఫోర్స్

(మొదటి పేజి తరువాయి)
ఈ మేరకు ఫేడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, గురుకులాల్లో పరిస్థితిని అధ్యయనం చేసేందుకు ఈ నెల 30 నుంచి వచ్చే నెల 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా గురుకుల బాట నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పార్టీ సీనియర్ నాయకులు మహిళ నేతలు సందర్శించనున్నారు. అలాగే గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరపున అధ్యయన కమిటీని ఏర్పాటు చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీని ఏర్పాటు చేశారు.

# కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ

హైదరాబాద్,నవంబర్ 28 ప్రజావినికిడి:
తెలంగాణ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చె ప్పింది. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏ ర్పాటు చేయనున్నట్లు రైల్వే శాఖ వెల్లడించింది. విభజన హామీలలో ఇది కూడా ఉం ది. ప్రస్తుతం కాజీపేటలో ఉన్న ఓవర్ హా లింగ్ వర్క్ షాప్‌ను మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌గా అప్ గ్రేడ్ చేస్తూ ఆదేశాలు జా రీ చేసింది. అప్‌గ్రేడ్ చేయాలని గత ఏడాది జులై 5న దక్షిణ మధ్య రైల్వే జీఎంకి రైల్వే బోర్డు లేఖ రాసింది. అప్ గ్రేడ్ చేసిన యూనిట్‌లో ఎల్‌హెచ్‌బీ,ఈఎంయూ కోచ్‌లను తయారు చేసేందుకు అనుగుణంగా యూనిట్‌ని అభివృద్ధి చేయడానికి ఈ ఏ డాది సెప్టెంబర్ 9న రైల్వే బోర్డు ఆదేశాలిచ్చింది. కాగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి కాజీపేట రైల్వే కోచ్ డిమాండ్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. కాజీపేటలో రైల్వే కోచ్ ఏర్పాటు చేసి కేంద్రం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీల నేతలు కో రాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కాజీపేటలో రైల్వే కోచ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం గమనార్హం.

## రుణమాఫీ పేరుతో పంగనామాలు

(మొదటి పేజి తరువాయి)
ఇలాంటి అంశాలపై తరచూ ట్వీట్లు పెట్టే కేటీఆర్.. తాజాగా మరోసారి అదే చేశారు. ఓ భారీ ట్వీట్ పెట్టారు.. అందులో.. "సిగ్గు లేదా జీడిగింజా అంటే - నల్లగున్నా నాకేం సిగ్గు అన్నదంట! రైతు భరోసాకు ఎగనామం పెట్టి, రుణమాఫీ పేరుతో పంగనామాలు పెట్టి, పంటల కొనుగోళ్లకు శఠగోపం పెట్టి, ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఎగ్గొట్టి, దిలావర్‌పూర్‌లో దమనకాండ సృష్టించి, రామన్నపేటను రావణకాష్టం చేసి, లగచర్ల రైతులను జైలుపాలు చేసి, అల్లుడి కళ్ళలో ఆనందం చూసినందుకా?" అని కేటీఆర్ ప్రశ్నించారు. "రైతు పండుగలా ? పండుగలు మీకు, పస్తులు రైతులకు, చెప్పింది బారానా, చేసింది చారానా, కల్లాల్లో ధాన్యం పోసి, కళ్లల్లో వత్తులు వేసుకొని, కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్న రైతులు. నిబంధనల పేరుతో కొర్రీలు పెట్టి కొనుగోళు చేపట్టకపోవడంతో, అడ్డికి పావుశేరు లెక్కన దళారులకు అమ్ముకుంటున్నారు" అని కేటీఆర్ ఫైర్ అయ్యారు.

## జార్ఖండ్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన హేమంత్ సోరెన్

నవంబర్ 28 ప్రజావినికిడి:
జార్ఖండ్ ముఖ్యమంత్రిగా జేఎంఎం నేత హేమంత్ సోరెన్ ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల జరిగిన జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో జేఎంఎం-కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. దీంతో హేమంత్ సోరెన్ రాష్ట్ర 14వ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. ఝూర?ండ్ రాజధాని రాంచీలోని మొరహాబాద్ మైదానంలో గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ఆయనతో ప్రమాణం చేయించారు.ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ తదితరులు హాజరయ్యారు.హేమంత్ సోరెన్ నాలుగోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఈ ఏడాది ప్రారంభంలో భూకుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో జనవరి 31న ఈడీ అతనిని అరెస్ట్ చేసింది. సీఎం పదవికి రాజీనామా చేసిన అతను ఐదు నెలల తర్వాత జైలు నుంచి విడుదలయ్యారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో 81 స్థానాలు ఉండగా జేఎంఎం 34 చోట్ల విజయం సాధించింది. బీజేపీ 21, కాంగ్రెస్ 16, ఆర్జేడీ 4, సీపీఐ(ఎంఎల్)(ఎల్) 2, ఏజేఎస్‌యూపీ, లోక్ జన శక్తి పార్టీ (రాంవిలాస్ పాశ్వాన్), జేఎల్‌కేఎం, జేడీయూ పార్టీలు ఒక్కో సీటు చొప్పున గెలిచాయి.

# ఇథనాల్ పరిశ్రమకు అనుమతులు ఎవరిచ్చారు?

### దిలావర్‌పూర్‌కు వస్తే తేల్చుకుందాం రా.. కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్

హైదరాబాద్, నవంబర్ 28 ప్రజావినికిడి: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్ విసిరారు. నిర్మల్ జిల్లాలోని దిలావర్‌పూర్‌కు రావాలని, ఇథనాల్ పరిశ్రమకు అనుమతులు ఎవరిచ్చారో అక్కడే తేల్చుకుందామన్నారు. అన్ని అనుమతులు ఇచ్చింది కేసీఆర్, కేటీఆరేనని ఆరోపించారు. కేటీఆర్ ఎక్కడెక్కడో తిరగడం వృథా అని, ఆందోళన జరుగుతున్న ప్రాంతానికే వెళ్దామన్నారు. ఎవరు అనుమతులు ఇచ్చారో అక్కడే తేల్చుదామన్నారు.సచివాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ... ఇథనాల్ కంపెనీకి గత ప్రభుత్వం అనుమతులిచ్చే నాటికి కంపెనీ డైరెక్టర్‌గా తలసాని శ్రీనివాస్ యాదవ్ తనయుడు తలసాని సాయి ఉన్నట్లు తెలిపారు. ఇథనాల్ కంపెనీ మరో డైరెక్టర్‌గా పుట్టా సుధాకర్ తనయుడు ఉన్నట్లు చెప్పారు. పుట్టా సుధాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ వియ్యంకులని గుర్తు చేశారు. గతంలో గ్రామసభను నిర్వహించకుండానే ఇథనాల్ కంపెనీకి అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. దిలావర్‌పూర్‌కు వచ్చేందుకు కేటీఆర్ సిద్ధమా? కాదా? చెప్పాలన్నారు. హాస్టళ్లలో వరుసగా జరుగుతున్న సంఘటనల వెనుక కుట్ర ఉందని భావిస్తున్నట్లు చెప్పారు. కుట్రలపై విచారణ జరిపి కుట్రదారులను బయటపెడతామని హెచ్చరించారు. కుట్రలకు పాల్పడే అధికారులపై క్రిమినల్ చర్యలు పెడతామన్నారు. అవసరమైతే అధికారులను సర్వీసుల నుంచి తొలగిస్తామని స్పష్టం చేశారు. అన్ని విషయాలను ఆధారాలతో బయటపెడతామన్నారు. హాస్టళ్లలోని ఘటనల వెనుక తమకు అనుమానాలు ఉన్నాయని తెలిపారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శుక్రవారం 29 నవంబర్ 2024

# డిసెంబర్ 1న పద్మశాలి కార్తీకమాసం వన భోజనాలు..

## పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు..



ప్రజావినికిడి,(అంబర్ పేట్): అంబర్ పేట నియోజకవర్గం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ ఒకటో తేదీ ఆదివారం సంఘం 12వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉస్మానియా యూనివర్సిటీలోని ఫ్యాకల్టీ క్లబ్ లో కార్తీకమాస వనభోజనాలు, పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్టు సంఘం అధ్యక్షుడు వర్కాల కృష్ణ,ప్రధాన కార్యదర్శి చిలక శివ్ కుమార్,కోశాధికారి భీమనపల్లి అశోక్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబర్పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనంద భాస్కర్, రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్,తెలంగాణ బీసీ కమిషన్ తొలి చైర్మన్ బిఎస్ రాములు తదితరులు హాజరుకానున్నట్టు తెలిపారు.ఈ నియోజకవర్గం పద్మశాలి సంఘం కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# కాసుల కోసమే.. ప్రభుత్వ మధ్యాహ్న భోజన పథకమా..?

## విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం..

## అని ప్రశ్నిస్తున్న పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ.. అధ్యక్షుడు సదానంద రెడ్డి..

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
ప్రభుత్వ మధ్యాహ్న భోజన పథకమా! ఎందుకు విద్యార్థుల ఉసురుతీస్తున్నావు. ఎందుకు విద్యార్థులకు ఉరికొయ్యగా మారుతున్నావు.మాగనూరు హాస్టల్లో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటున్న పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ.పేద విద్యార్థులకు శాపంగా మారిన, ప్రభుత్వ విద్యాలయాలు.విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించే విషయంలో పూర్తిగా విఫలమైన ప్రభుత్వాలు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విషయంలో వివక్ష ఎందుకు చూపిస్తున్నారని ప్రస్తుత ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ.
ఉడికీ ఉడకని అన్నము,ఉడికీ ఉడకని కూర, సాంబార్ మరియు నీళ్ల చారు పోసి ఇదే కూర అని విద్యార్థులకు నరకాన్ని చవిచూపిస్తున్న ప్రభుత్వ మధ్యాహ్న భోజన పథకం. ప్రభుత్వ విద్యాలయాలలో చదివే విద్యార్థులను మభ్యపెట్టి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడే వారిని ఏమనాలి,ఏ శిక్ష వేస్తే సరిపోతదని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న పీపుల్ ప్రొటెక్షన్



పార్టీ. అధినేత సదానంద రెడ్డి..
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు మధ్యాహ్న భోజనం తినలేక వాటిని చెత్తకుప్పలో పడేస్తున్న దాఖలాలు ఎన్నో ఉన్నాయి. విద్యార్థుల సహనానికి పరీక్ష పెడుతున్న "ప్రభుత్వ మధ్యాహ్న భోజన పథకం". ప్రభుత్వ పాఠశాలల్లో అధ్వాన్నంగా వంటలు.

మధ్యాహ్నం భోజనం, కూరలు తినలేకపోతున్నాం అంటున్న విద్యార్థులు.
ఈ రకంగా మధ్యాహ్న భోజనం ఉంటే విద్యాశాఖ ఏమి చేస్తున్నట్లు,ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు.దీనికి ప్రభుత్వము సమాధానం చెప్పి తీరవలసిందే. విద్యార్థులకు ఈ విధమైన దుస్థితిని కల్పించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిదేనని, విద్యార్థుల తల్లిదండ్రుల తరఫున పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధినేత సదానంద రెడ్డి మీడియా ముఖంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాడు.

# ఘనంగా జ్యోతిభాపూలే 135వ వర్ధంతి వేడుకలు..



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
మహాత్మ జ్యోతిభాపూలే 135వ వర్ధంతి వేడుకలను అంబర్ పేట్ అలికేఫ్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఓబిసి రాష్ట్ర అధ్యక్షులు వినోద్ యాదవ్ విచ్చేశారు.ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ,గత 135 ఏళ్ల క్రితం సమాజంలో ప్రతి ఒక్కరికి విద్య ఎంతో అవసరం అని చెప్పిన మహనీయుడని కొనియాడారు. అంతేకాకుండా మహిళల అభ్యున్నతకై సావిత్రిబాయి పూలే కూడా ఎన్నో కష్టాలు ఓర్చి నేడు స్త్రీల విద్యాభివృద్ధికి తోడ్పడిన మహనీయురాలని గుర్తు చేశారు.ప్రతి ఒక్కరూ సంఘ, సమాజంలో సమన్యాయం జరిగేందుకు కృషి చేయాలన్నారు.పూలే ఆశయాలను నిరంతరం ప్రజల్లోకి తీసుకెళ్లినప్పుడే నిజమైన నివాళులు అర్పించిన వాళ్ళమని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు భూషణ్,దయాకర్ యాదవ్,బిజెపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓయాసిస్ స్కూల్ లో నిర్వహించే వైజ్ఞానిక ప్రదర్శనకు సిద్ధం..

## -రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు రాక - జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు..

ప్రజావినికిడి, (శంషాబాద్):నవంబర్ 29,
రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల కేంద్రం నర్కుడ గ్రామం ఓయాసిస్ స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ అమ్మపల్లి, నర్కుడ,రోడ్డు శంషాబాద్ నందు నిర్వహించే రంగారెడ్డి జిల్లా స్థాయి 52వ బాల వైజ్ఞానిక ప్రదర్శన 2024 -25 సంవత్సరం 12వ ఇన్స్పైర్ ప్రాజెక్టుల ప్రదర్శన 2023 -24 అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు తెలిపారు.ఈ ప్రదర్శన శుక్రవారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర సమాచార సాంకేతిక శాఖ మంత్రి జిల్లా ఇంచార్జ్ దుద్దుల శ్రీధర్ బాబు ప్రారంభించనునట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యుడు టి. ప్రకాష్ గౌడ్ ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు.ఈ సంవత్సరం జాతీయ ఉపాధ్యాయ శిక్షణ, పరిశోధన



సంస్థ ప్రకటించిన సుస్థిర భవిష్యత్తు నిర్మాణంలో శాస్త్ర,సాంకేతిక పాత్ర అనే ప్రధాన అంశం క్రింద ఏడు ఉపాంశాలు ప్రాజెక్టులు ఉపాధ్యాయ చత్ర ఉపాధ్యాయ ప్రదర్శనలు ఇందులో ప్రదర్శింపబడతాయని ఆయన తెలిపారు. జిల్లాలోని మేనేజ్మెంట్ కు చెందిన మండల పరిషత్ ప్రభుత్వ ట్రైబల్ మోడల్ కే బి బి పి సాంఘిక సంక్షేమ ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులు తమ ప్రాజెక్టులను ప్రాథమికోన్నంత మరీ ఉన్నంత స్థాయి ఉన్నంత విభాగాలలో వైజ్ఞానిక ప్రదర్శన కింద 400 ప్రాజెక్టులు 2023 24 ఇన్స్పైర్ మాణిక్ సంబంధించి 94 ప్రాజెక్టులు మొత్తం సుమారు 500 ప్రాజెక్టు ప్రదర్శనలో పాల్గొంటారని తెలిపారు.ప్రదర్శన వచ్చే విద్యార్థులు వారు వెంట వచ్చే గైడ్ ఉపాధ్యాయులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.ప్రతి ప్రాథమిక ఉన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైన్స్ ఉపాధ్యాయులు చొరవ తీసుకొని విద్యార్థులను ప్రోత్సహించి నాణ్యమైన ప్రాజెక్టు ప్రదర్శనకు తీసుకురావాలని ఆయన కోరారు.

# షాద్ నగర్ లో కార్తీక దీపోత్సవ కార్యక్రమం..

## మొదటి రోజు పాల్గొన్న

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ పట్టణం హాజీపల్లి రోడ్డు ఆకుల మణయ్య గ్రౌండ్ లో ఛత్రపతి శివాజి కల్చరల్%ఢ%సోషల్ ఆర్గనైజేషన్ సింగారం యాదగిరి నివాస్,సింగారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో 28 నుండి 30 వరకు జరుగుతున్న లోకకళ్యానార్ధం,సామూహిక కార్తీక దీపోత్సవం సందర్భంగా మొదటి రోజు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ప్రాంగనాన్ని సందర్శించారు.వారితో పాటు దేపల్లి అశోక్ గౌడ్,ప్యాట అశోక్,మల్చలం రాము,బర్మలి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,కార్తీక మాసోత్సవాన్ని పురస్కరించుకొని షాద్ నగర్ పట్టణం లో ఛత్రపతి శివాజి కల్చరల్ సోషల్ ఆర్గనైజేషన్ వారు ఏర్పాటు చేసిన కార్తీక దీపోత్సవ వేడుకలో అందరూ పాల్గొని, హిందూ ఐక్యత ను చాటాలని అన్నారు.అదేవిదంగా షాద్ నగర్ పట్టణం ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఛత్రపతి శివాజి కల్చరల్ సోషల్ ఆర్గనైజేషన్ వారికి అభినందనలు తెలిపారు.

# షాద్ నగర్ లో అంగరంగ వైభవంగ కార్తీక దీపోత్సవ కార్యక్రమం..

## అందరూ పాల్గొని హిందూ ఐక్యతను చాటండి..: ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి..





ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ పట్టణం హాజీపల్లి రోడ్డు ఆకుల మణయ్య గ్రౌండ్ లో ఛత్రపతి శివాజి కల్చరల్%ఢ%సోషల్ ఆర్గనైజేషన్ సింగారం యాదగిరి నివాస్,సింగారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో 28 నుండి 30 వరకు జరుగుతున్న లోకకళ్యానార్ధం..సామూహిక కార్తీక దీపోత్సవం.. సందర్భంగా మొదటి రోజు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ప్రాంగనాన్ని సందర్శించారు.వారితో పాటు మున్సిపల్ చైర్మన్ కొందుంటి నరేందర్,బర్మలి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,కార్తీక మాసోత్సవాన్ని పురస్కరించుకొని షాద్ నగర్ పట్టణంలో ఛత్రపతి శివాజి కల్చరల్ సోషల్ ఆర్గనైజేషన్ వారు ఏర్పాటు చేసిన కార్తీక దీపోత్సవ వేడుకలో అందరూ పాల్గొని, హిందూ ఐక్యత ను చాటాలని అన్నారు.

# హిందూ ధర్మం వైపు అందరూ నిలబడాలి..

## రామరాజ్య స్థాపన కోసం అందరూ పాటుపడాలి.. : బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..

## శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీవర్ధన్ రెడ్డి..

ప్రజావినికిడి,(షాద్ నగర్):
మొగిలిగిద్ద గ్రామంలో శ్రీసీతారామ ఆంజనేయ స్వామి నూతన ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి దేపల్లి అశోక్ గౌడ్, మాజీ సర్పంచ్ వెంకటయ్య,వెంకటేష్ గుప్త,ప్యాట అశోక్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా
నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,శ్రీ ఆంజనేయ స్వామి వారి కృపాకటాక్షాలు షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, పాడిపంటలతో



సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరారు.అదేవిదంగా హిందూ ధర్మం వైపు అందరూ నిలబడాలని,హిందూ ధర్మాన్ని పరిరక్షించుకోవాలని, భవిష్యత్ లో రామ రాజ్య స్థాపన కోసం ప్రతీ ఒక్కరూ పాటు పడాలని కోరారు. అదేవిదంగా ఆలయ నిర్మాణం భాగమైన దాతలను, సహకరించిన గ్రామస్తులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆనంద్, పూల నర్సింహా,పిల్లి బాబు,సురేష్,శివ, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసంలో ఒక్క దీపం వెలిగించినా

# పాపం తొలగిపోతుంది..

## కోటి దీపోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి..

**షాద్ నగర్ పట్టణంలో ఘనంగా కార్తీక మాస కోటి దీపోత్సవ కార్యక్రమం..**

**మంగళ వాయిద్యాలతో,వేద మంత్రోచ్ఛ చరణాలతో,సకల దేవతలు కొలువై ఉండే గోమాత పూజా..**

**గోమాత పూజతో కార్తీకమాస కోటి దీపోత్సవాలు ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**

**కాశీ నుండి తెచ్చిన శివలింగానికి శివ రుద్రాభిషేకం లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**



ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ చరిత్రలోనే అద్భుతమైన కోటి దీపోత్సవ కార్యక్రమం జరిగిందంటూ, అత్యంత పవిత్రమైన కార్తీక మాసంలో కోటి దీపోత్సవ కార్యక్రమంలో నేను పాల్గొనడం,కార్తీక మాసం శుభ సందర్భంగా శివాభిషేకం చేయడం అదృష్టంగా భావిస్తున్నాను అంటూ,కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన హాజిపల్లి నివాస్ శ్రీనివాస్ దంపతులకు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.షాద్ నగర్ పట్టణంలోని ఆకుల మానయ్య గ్రౌండ్ లో హాజిపల్లి గ్రామానికి చెందిన నివాస్ శ్రీనివాస్ దంపతులు కార్తీక మాస కోటి దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కోటి దీపోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి పాల్గొని మొదటగా ఆదిదేవతలు కొలువైన గోమాతకు పూజ కావించి,అనంతరము జరిగిన శివ రుద్రాభిషేకంలో కాశీ నుండి తెచ్చిన శివలింగానికి రుద్రాభిషేకము నిర్వహించి,
పాలమూరు వాస్తవ్యుడైన గౌరవయ్య స్వామి అనుగ్రహ భాషణం విని,కోటి దీపోత్సవ కార్యక్రమంలో మొదటగా జ్యోతి ప్రజ్వలన గావించి మొత్తం కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తిలకించారు.పూర్తి భక్తి పరవశంతో సాగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మొదటి నుండి చివరి వరకు పూర్తి భక్తి పారవశ్యంలో చలిని సైతం పక్కకు నెట్టి ఆ భగవంతునిపై తనకున్న భక్తి ప్రపత్తులు చాటుకున్నాడు.ఈ కార్యక్రమంలో



ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తో పాటు పట్టణ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మామిడిపల్లి ఎంపిటిసి కట్న మాదవి రవిందర్, ఈదులపల్లి మాజీ సర్పంచ్ పట్వారి శ్రవణ్,పుర ప్రముఖులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల దొంగలను పట్టుకున్న నాగోల్ పోలీసులు.

ప్రజావినికిడి,(నాగోల్):
పార్కు చేసిన ద్విచక్ర వాహనాలను దొంగలించి సొమ్ము చేసుకుంటున్న దొంగలను పట్టుకున్న సంఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. నాగోల్ పోలీస్ స్టేషన్ సిఐ ఏ సూర్య నాయక్ అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. షాపింగ్ కాంప్లెక్స్ లో గాని ఇంటి ముందల కానీ నిలిపిన వాహనాలను దొంగిలిస్తున్న నాగోల్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కు చెందిన ఇద్దరు మైనర్ బాలురు సమాచారాన్ని విశ్వసనీయంగా అందుకొని వారిని



అదుపులోకి తీసుకొని విచారించినట్లు సిఐ తెలిపారు. దీంతో వారిద్దరు మైనర్లు ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడినట్లు ఒప్పుకోవడంతో వారి వద్ద నుండి ఆరు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ సూర్య నాయక్ వివరించారు. స్వాధీనం చేసుకున్న బైకు లలో రెండు యాక్టివా,ఒకటి యమహా,ఒకటి స్ప్లెండర్,రెండు పల్సర్ వాహనాలను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. వీటిలో నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీ చేసిన నాలుగు వాహనాలు కాగా చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు వాహనాలుచెందినవిగా గుర్తించినట్లు వివరించారు. మైనర్లు ఇద్దరినీ జువినల్ పంపించినట్లు తెలిపారు. ఈ దాడిలో పాల్గొని నిందితులను పట్టుకొని వాహనాలను స్వాధీనం చేసుకొని సీజ్ చేసిన నాగోల్ ఎస్హెచ్ఓ ఏ.సూర్య నాయక్ ఎస్ఐ వి.రమేశ్ సిబ్బంది పిసి కే. సుభాష్, జేసాయిష్, మహిళా సిబ్బంది ఎన్. హిమబిందు లను ఎల్బీనగర్ డిసిపి సిహెచ్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్,ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్యలు అభినందించారు.

## ఇథనాల్ కంపెనీకి నా కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదు

### : మాజీ మంత్రి తలసాని

హైదరాబాద్,నవంబర్ 28 ప్రజావినికిడి:
నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో ప్రతిపాదించిన ఇథనాల్ కంపెనీకి, తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తమకు వాటాలున్నాయని మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, పీసీసీ అధ్యక్షుడు అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాకు వాటాలున్నాయని నిరూపిస్తే వాళ్లకే రాసిస్తానని చెప్పారు. ఇథనాల్ కంపెనీ వద్దని అక్కడి గ్రామస్తులు ధర్నాలు చేస్తున్నారని, దానిపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మీడియాతో



మాట్లాడారు. రాజమండ్రి దగ్గర ఒక డిస్టిలరీస్ కంపెనీలో 8 మంది డైరెక్టర్లలో ఒకరిగా నా కుమారుడు ఉన్నారని, 2016లోనే దానికి రాజీనామా చేశాడన్నారు. అదే ఏడాది ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఏపీలో ఒప్పందం కుదిరిందని, ఆ తర్వాత దానిని రద్దు చేసుకున్నారని తెలిపారు. పాత పేపర్ పట్టుకుని తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇథనాల్ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదన్నారు. దానికి కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ అనుమతి ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వమే అనుమతి ఇచ్చినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీపై బురదజల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజమన్నారు. లగచర్లలో కేటీఆర్ కుట్ర చేశారని ప్రభుత్వం ఆరోపణలు చేసిందన్నారు. రాష్ట్రంలో అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అయిందని, రాష్ట్ర ప్రజలు ఇబ్బందుల్లో వున్నారని చెప్పారు. శుక్రవారం అన్ని జిల్లా కేంద్రాల్లో దీక్షా దివస్ నిర్వహిస్తామని తలసాని చెప్పారు. రేపు ఉదయం నిమ్స్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేస్తామన్నారు. సాయంత్రం 4 గంటలకు బసవతారకం కేన్సర్ హాస్పిటల్ నుంచి ర్యాలీ నిర్వహిస్తామన్నారు. తెలంగాణ భవన్‌లో హైదరాబాద్ దీక్షా దివస్ నిర్వహిస్తామని వెల్లడించారు. వేల మంది గులాబీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు.

## పదేళ్లపాటు అన్ని శాఖల్లో వేలు పెట్టి పలు వ్యవస్థలను చిన్నాభిన్నం

### కేటీఆర్ పై రఘునందన్ తీవ్ర వ్యాఖ్యలు

హైదరాబాద్, నవంబర్ 28 ప్రజావినికిడి: జర్నీ న్యూస్: తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ కలిసికట్టుగా పనిచేస్తున్నాయంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కేటీఆర్ చేసిన



వ్యాఖ్యలపై ఎంపీ రఘునందన్ రావు తీవ్రంగా మండిపడ్డారు. కేటీఆర్ ట్వీట్ ను రీట్వీట్ చేస్తూ తీవ్ర పదజాలంతో విమర్శించారు. తామే కనుక కాంగ్రెస్ తో కలిసిపోయి ఉంటే ఇప్పుడు ఇలా ట్వీట్లు పెడుతూ ఉండేవాడివి కాదు, చర్లపల్లి జైలులో చిప్పకూడు తింటూ ఉండేవాడివని అన్నారు. కేటీఆర్ పనికిమాలిన స్టేట్ మెంట్లు చూస్తుంటే అధికారంతో పాటు ఆయన తన మెదడును కూడా కోల్పోయినట్లు ఉందని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్న పదేళ్లలో అన్ని శాఖల్లో వేలుపెట్టి తెలంగాణ ఆర్థిక, విద్య, వైద్య వ్యవస్థలను కేటీఆర్ చిన్నాభిన్నం చేశాడని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. రాజకీయాలు ఎలా చేయాలో కేటీఆర్ లాంటి వారి దగ్గర నేర్చుకోవాల్సిన దౌర్భాగ్యం తమకు పట్టలేదన్నారు. రాజకీయం ఎలా చేయాలో, ప్రజా సమస్యలను ఎలా పరిష్కరించాలో ఆయనకు తెలిసి ఉంటే చేతిలో ఉన్న అధికారం కోల్పోయే పరిస్థితి వచ్చేది కాదన్నారు. కేటీఆర్ ను నమ్మి పార్టీ బాధ్యతలు అప్పగించినందుకు కేసీఆర్ ప్రస్తుతం ప్రజలకు ముఖం చూపించలేక ఫాంహౌస్ కే పరిమితమయ్యాడని రఘునందన్ రావు చెప్పారు.

## సత్యనగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ పవన్ కుమార్..



ప్రజావినికిడి,(క్రొత్తపేట):గురువారం రోజు కొత్తపేట డివిజన్ సత్యనగర్ కాలనీలో పర్యటించిన స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ సత్యనగర్ కాలనీలో చెత్త కుప్పల సమస్యలు ఎక్కువగా వున్నాయని కాలనీ వాసులకు ఇబ్బందిగా ఉంటుందని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్థానికులతో కలిసి కాలనీలో పర్యటించడం జరిగింది. వెంటనే సంబంధిత సానిటైజేషన్ సూపర్వైజర్,రాంకీ సూపర్వైజర్లను పిలిపించి కాలనీలో చెత్తను రోడ్డుపై ఎవరు వేయకుండా చూడాలని అన్నారు. కాలనీలో వున్నటువంటి చెత్తను ఎప్పటికీ అప్పుడు శుభ్రం చేయాలని, కాలనీ పరిశుభ్రంగా వుండేలా చూసుకోవాలని వారికి తెలియజేశారు.ఈ పర్యటనలో కాలనీ వాసులు పులికంటి వెంకట్, గోపీనాథ్,చక్రవర్తి, రామకృష్ణ,మహేష్, ఎస్ఎఫ్ఏ ప్రేమ్,విజయ భారతి తదితరులు పాల్గొన్నారు.

## త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి ని కలిసిన కార్పొరేటర్ పవన్ కుమార్..

ప్రజావినికిడి,(క్రొత్తపేట):
గురువారం రోజు కొత్తపేట డివిజన్ స్నేహపురి కాలనీ అధ్యక్షుడు అనంతుల సురేందర్ రెడ్డి ఇంటికి విచ్చేసిన గౌరవనీయులైన త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ నాయకులు.



## జ్యోతిరావు పూలే కు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన:ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్): మహాత్మ శ్రీ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఎల్బీనగర్ నందు ఉన్న ఆయన విగ్రహానికి ఎల్బీనగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బడుగు,బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి,వారి హక్కుల కోసం పోరాడి,సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు.వారు భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం,పేద,అణగారిన,అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడారు అని తెలిపారు.

## ప్రధాని మోడీ హత్యకు ప్లాన్ అంటూ ఫోన్ కాల్

### అప్రమత్తమైన పోలీసు యంత్రాంగం



న్యూఢిల్లీ, నవంబర్ 28 ప్రజావినికిడి: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి హత్య బెదిరింపులు వచ్చాయి. ఓ మహిళ ముంబై పోలీసులకు ఫోన్ చేసి ఈ బెదిరింపులకు పాల్పడింది. ప్రధాని హత్యకు ప్లాన్ చేస్తున్నట్లు పేర్కొంది. గురువారం ఉదయం ముంబై పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఓ ఫోన్ కాల్ వచ్చింది. ప్రధాని హత్యకు ప్లాన్ చేస్తున్నట్లు ఫోన్ చేసిన వ్యక్తి బెదిరించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఫోన్‌కాల్‌ను ట్రేస్ చేయగా.. 34 ఏళ్ల మహిళ ఈ బెదిరింపులకు పాల్పడినట్లు తేలింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడిన మహిళను పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. సదరు మహిళ మానసిక పరిస్థితి బాగోలేదని పోలీసులు భావిస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# గురుకుల విద్యార్థుల ప్రాణాలతో ఆడుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం



వనపర్తి నవంబర్ 28 ప్రజావినికిడి: ఈరోజు ఏబీవీపీ వనపర్తి ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఆత్మహత్యలను నిరసిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఏ విధంగా ఆడుకుందో ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుంది కనీస వసతులు లేక విద్యార్థులు అష్ట కష్టాలు పడుతున్నారు మధ్యాహ్న భోజనం వల్ల ఫుడ్ పాయిజన్ ఐ ఎంతోమంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారు ఒకే సంవత్సరంలో 886 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ గురయ్యారు వారు మృత్యుని జయించి బతికారు ఒక సంఘటన జరిగి మరవకముందే ఇంకో సంఘటన జరుగుతుంది మద్యానికి మంత్రి ఉండగానే విద్యకు మంత్రి లేడు ఈ ప్రభుత్వం విద్యార్థుల కోసం అసలు పట్టించుకోవడం లేదు మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేని భోజనం వడ్డిస్తున్నారు ఎక్కడైనా ఏమైనా సంఘటన అధికారులు అస్సలు స్పందించడం లేదు అంటే ప్రాణాలు కోల్పోతేనే వీరు స్పందిస్తారా ఇప్పటికే 51 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు అయినా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అసలు కనీస సోయ లేకుండా ఎక్కడ పడ్డా గొంగడి అక్కడే ఉన్నట్లు వారి వ్యవహార శైలి కనిపిస్తుంది సీఎం రేవంత్ రెడ్డి గారు ఇప్పుడైనా స్పందించి హాస్టల్ విద్యార్థుల జీవితాలను బాగు చేయాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో బంటి, పవన్ విష్ణు,ఆదిత్య, భరత్, సంతోష్, వంశీ, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనపై కళాకారుల యాత్ర



అనంతగిరి నవంబర్ 28 ప్రజావినికిడి: ప్రజా పాలన కళాయాత్ర పదోవ రోజున అనంతగిరి మండలం వసంతపురం. వాయిలసింగారం. గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి ఆరు గ్యారెంటీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 500 కు గ్యాస్ సిలిండర్ రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు స్కిల్ యూనివర్సిటీ రెసిడెన్షియల్ స్కూలు రైతుకు రెండు లక్షల రుణమాఫీ 200 యూనిట్ల ఉచిత కరెంటు యువతకు ఉద్యోగాలు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్స్ స్వయం సహాయక సంఘాలకు నిధులు గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలు ఎన్నో రకాల అభివృద్ధి పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి పథకాలను తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కళారూపాల ద్వారా జిల్లా నలుమూలల ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై కళా ప్రదర్శనలు చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు. కార్యదర్శులు. అక్షయ్ తేజ .గురు లక్ష్మి.సాంస్కృతిక సారధి టీం లీడర్ ఈర్ల సైదులు. గడ్డం ఉదయ్. పాలకుర్తి శ్రీకాంత్. డప్పు శంకర్. పాక ఉపేందర్. మేడిపల్లి వేణు. గజ్జి మంజుల. సిరిపాంగి రాధ. మల్లెపాక శిరీష .అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# లాభదాయక సాగుపై అవగాహనకే రైతుపండుగ

## కొత్త పంటలు, యాంత్రీకరణపై అవగాహన కల్పించడమే లక్ష్యం

## రైతు పండుగ వ్యవసాయ ప్రదర్శన ప్రారంభించిన అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మహబూబ్‌నగర్ నవంబర్ 28 ప్రజావినికిడి: వ్యవసాయ రంగంలో నూతన ధోరణులు, లాభదాయక వ్యవసాయంపై రైతులకు అ వగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా, అమిస్తాపూర్ గ్రామం వద్ద ఏర్పాటు చేసిన రైతు పండుగ వ్యవసాయ ప్రదర్శన ను వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దామోదర రా జనర్సింహ, ఎక్సైజ్, ప్రొహిబిషన్, పర్యాట క శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ..రానున్న నాలుగేళ్ల లో రైతుల కోసం ప్రభుత్వం అనుకున్న ప నులన్నీ చేసి సెహభాస్ అనిపించుకుంటుందన్నారు.
ఈ రైతు పండుగ వ్యవసా య ప్రదర్శనలో ఆధునిక వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు, ఆహార పదార్థాల ప్రదర్శనపై 117 స్టాళ్లు ఏర్పాటు చేశామని అన్నారు. సేంద్రియ వ్యవసాయంతో పాటు, సాంకేతికతను జోడించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించే విధంగా మెలకువలను అందించడానికి ఈ రైతు పండుగ వ్యవసాయ సదస్సు ఉపయోగపడుతుందని అన్నారు. ఆయిల్ పామ్ తోటలు పెంచితే తమ ప్రభుత్వం భరోసాగా ఉంటుందని అన్నారు. వ్యవసాయ రంగంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతల వెంకటరెడ్డి లాంటి మేధావులు లాభసాటి వ్యవసాయం ఏ విధంగా చేయాలో ఈ సదస్సులో అవగాహన కల్పిస్తారని అన్నారు.ఇతర దేశాల్లో ఎలాంటి పంటలు పండించినా లాభం పొందుతున్నారని, కొత్త పంటలపై రైతులకు 3 రోజుల సదస్సులో అవగాహన కల్పిస్తారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదృష్టం కొద్దీ పాలమూరు జిల్లా ముద్దుబిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారని, ఈ జిల్లాను వలసల జిల్లా కాకుండా వలసలు వచ్చే జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దామోదర రాజ నర్సింహ మాట్లాడుతూ.. 117 స్టాళ్లతో ఏర్పాటు చేసిన ఇంత గొప్ప రైతు సదస్సును ఇప్పటివరకు తాను చూడలేదన్నారు. 20032004 ప్రాంతంలో వ్యవసాయం దండగ అని ప్రచారం జరిగితే అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమైన ప్రాజెక్టులను ప్రారంభించి కొంతవరకు పూర్తి చేయడం వల్ల వ్యవసాయం దండగ కాదు.. పండుగ అని నిరూపించారని అన్నారు. ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు అన్ని రంగాల్లో అన్యాయం జరిగిందన్నారు.
రాష్ట్రం ఏర్పడినప్పుడు రూ.70 వేల కోట్ల కంటే తక్కువ రుణ భారం ఉండేదని, గడిచిన పదేళ్ల కాలంలో ఏకంగా రూ.8 లక్షల కోట్ల అప్పు చేసి గత ప్రభుత్వం అప్పజెప్పిందని ఆరోపించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు గడచిన 10 నెలల్లో సుమారు రూ 60వేల కోట్లు వడ్డీ కిందనే చెల్లిస్తున్నామని అన్నారు. ఇలాంటి క్లిష్టమైన ఆర్థిక పరిస్థితుల్లో సైతం ప్రభుత్వం వచ్చాక రైతు రుణమాఫీ చేసిందని తెలిపారు. ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి మాట్లాడుతూ.. 2004 కంటే ముందు పాలమూరు జిల్లాలో పరిస్థితులు చాలా దుర్భరంగా ఉండేదని, 2004లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో




పాలమూరు జిల్లాలో భీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి, కోయిలసాగర్ వంటి నీటి పారుదల ప్రాజెక్టులను ప్రారంభించి కొంతవరకు పూర్తి చేయడం వల్ల జిల్లాలో సాగునీరు వచ్చిందన్నారు. వ్యవసాయ కమిషన్ రాష్ట్ర అధ్యక్షుడు కోదండ రెడ్డి మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగకు ఇంకా నెలన్నర రోజుల ముందే మహబూబ్‌నగర్ జిల్లాలో రైతును రాజు చేయడానికి వ్యవసాయ పండుగ జరుపుకోవడం జరుగుతున్నదని అన్నారు. రైతు పండుగ కార్యక్రమ సభాధ్యక్షుడు, దేవరకద్ర ఎంఎల్‌ఎ జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ..నవంబర్ 28 నుంచి 30వ తేదీ వరకు 3 రోజుల పాటు రైతులకు సేంద్రియ, ఆధునిక వ్యవసాయంపై ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తల ద్వారా అవగాహన కల్పిస్తామని అన్నారు. ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా ఈ సంవత్సర కాలంలో రూ.52 వేల కోట్ల నిధులను రైతులకు వివిధ పథకాల కింద ఖర్చు చేసిందని అన్నారు. ఈ నెల 30న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విచ్చేసి రైతులకు సంతోషకరమైన ప్రకటన చేసే అవకాశం ఉందన్నారు. రాష్ట్రం నలుమూలల నుండి రైతులు భారీగా తరలిరావాలని కోరారు. మహబూబ్‌నగర్ ఎంఎల్‌ఎ యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందన్నారు. మార్కెట్‌లో సన్న రకానికి రూ 3 వేల ధర పలుకుతోందని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి స్వాగతోపన్యాసం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 3 రోజుల పాటు నిర్వహించనున్న రైతు పండుగలో రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందర్ రావు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, సెరీకల్చర్ డైరెక్టర్ యాస్మిన్ భాష, ఎంఎల్‌సి కూచుకుల్ల దామోదర్ రెడ్డి, జిల్లా ఎస్‌పి డి జానకి, డిసిసి బ్యాంక్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, అచ్చంపేట, మక్తల్, వనపర్తి, షాద్‌నగర్ ఎంఎల్‌ఎలు వంశీకృష్ణ, వాకిటి శ్రీహరి, మేఘా రెడ్డి, వీర్లపల్లి శంకర్, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

### రైతు పండుగలో ఆకట్టుకున్న 150 స్టాళ్లు

ప్రజా పాలనలో భాగంగా గురువారం నుంచి ఈనెల 30 వరకు జిల్లా కేంద్రంలో చేపట్టిన రైతు పండుగ కార్యక్రమాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రైతు పండుగ కార్యక్రమాన్ని మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ఆధునిక వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు, ఆహార పదార్థాలు, ఎరువులు, విత్తనాలు, నూతన వంగడాలు, డ్రిప్ ఇరిగేషన్, వ్యవసాయ డ్రోన్లు, మినీ ట్రాక్టర్లు, దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ఎద్దులు, పొట్టేళ్లు, కోళ్లు, మేకపోతులు, పండ్ల పెంపకం, పూల తోటలు, చేపల పెంపకం వంటి దాదాపు 150 స్టాళ్లను ఏర్పాటు చేశారు. సేంద్రియ వ్యవసాయం, ఆధునిక పద్ధతుల్లో లాభసాటి వ్యవసాయం చేసేందుకు వ్యవసాయ శాస్త్రవేత్తలు, మేధావులు రైతులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఆడిటోరియం వంటివి రైతులకు విశేషంగా ఆకట్టుకున్నాయి.

# మంచు మాటున మహా కాలుష్యం



నవంబర్ 28 ప్రజావినికిడి:
ప్రపంచాన్ని పీడిస్తున్న ప్రధాన సమస్య వాయు కాలుష్యం. మన దేశంలోని అనేక పట్టణాలు ప్రాంతాలు వాయుకాలుష్య కోరల్లో చిక్కుకుని విలవిల్లాడుతున్నాయి. ఆంధ్రా కాశ్మీర్‌గా కనువిందు చేసే చింతపల్లి, లంబసింగి ప్రాంతాలు దట్టమైన పొగమంచు పొరలచాటున కనిపించే అందమైన పర్వతాలు, లోయలు కాశ్మీర్‌ను తలపిస్తాయి. ఆహ్లాదకరంగా కనిపించే దట్టమైన పొగమంచు మాటున కనిపించని కాలుష్యం కాచుకొని వుంటోంది. అటు కాలుష్యం? ఇటు పొగమంచుతో దేశంలోని చాలా నగరాలు ఢిల్లీ బాటలో పయనిస్తున్నాయి. వాహనాలు, పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యంతో నగరాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. దేశంలోని మహానగరాల గాలి కాలుష్యాన్ని కట్టడి చేయడానికి నిర్దిష్ట ప్రణాళికలు లేవు. పెరుగుతున్న చలి తీవ్రత, పొగమంచుకు వాయు కాలుష్యం తోడై? మరింత ప్రమాదకరంగా మారుతున్నది. రాబోయే రోజులలో చలి తీవ్రత మరింత పెరుగుతుందని, సాధారణం కంటే అధికంగా వుంటుందని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది. ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీ? కాలుష్య కోరల్లో విలవిలలాడుతోంది. వాతావరణ కాలుష్యం వల్ల ప్రపంచ వ్యాప్తంగా ప్రతి యేటా 70 లక్షల మందికి పైగా మరణిస్తున్నారని, ఈ సంఖ్య భారత్‌లో 16 లక్షలకు పైగా వుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. వాయు కాలుష్యం నేరుగా వయస్సుపైనా ప్రభావం చూపుతోందని మరో అధ్యయనం చెబుతోంది. చలి తీవ్రత క్రమేపీ పెరిగి, ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. వాతావరణ పరిస్థితుల్లో మార్పులు సంభవిస్తున్నాయి. ఇది కేవలం అసౌకర్యానికి సంబంధించిన విషయం కాదు. మానవ ఆరోగ్యానికి వినాశకరమైన పరిణామాలను కలిగించే అంశంగా చూడాలి. గాలిలో పెరిగిన కాలుష్యం? అనారోగ్యానికి కారణమౌతోంది. ప్రత్యేకించి
వృద్ధులు, చిన్నపిల్లలు, ఇప్పటికే శ్వాస సంబంధిత వ్యాధులతో బాధపడేవారికి ఇది మరింత ప్రమాదకరం. జలుబు, దగ్గు, జ్వరం, ఒళ్లు నొప్పులు ఇన్‌ఫ్లూయెంజా లక్షణాలు వుంటాయని,
తగిన జాగ్రత్తలు అవసరమని వైద్యులు చెబుతున్నారు. చిన్నపిల్లలు, గర్భిణీలు, వృద్ధులు, శ్వాస సంబంధిత ఇబ్బందులున్నవారు ఈ సీజన్‌లో జాగ్రత్తగా వుండాలని వైద్య ఆరోగ్య శాఖ హెచ్చరిస్తోంది. గాలి కాలుష్యంవల్ల న్యుమోనియా కేసులు పెరుగుతున్నాయని ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'చలి అనేది శారీరక సమస్య మాత్రమే కాదు, మానసిక, శారీరక భావోద్వేగ సమస్య కూడా' అంటారో మానసిక శాస్త్రవేత్త. మంచు దుప్పటి కప్పుకున్న ప్రకృతి రమణీయంగా, ఆహ్లాదకరంగానే వుంటుంది. దాని వెనుక పొంచివున్న కాలుష్యం, పొగమంచు, చలి తీవ్రత మనిషికే కాదు, జంతువులకు కూడా ముప్పుగా పరిణమిస్తోంది. దీన్ని ఈ రుతువులో వచ్చే చిన్న సమస్యగా కాకుండా? ప్రజల ఆరోగ్య సమస్యగా భావించి, ప్రభుత్వాలు అవసరమైన చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా సామాన్య ప్రజలకు అవగాహన కల్పించాలి.

# పీ.పీ.బాక్స్ క్రికెట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని బ్యాంక్ కాలనీ రోడ్డు సమీపంలో నూతనంగా నెలకొల్పిన పీ.పీ.బాక్స్ క్రికెట్ ను ప్రారంభించిన ఎల్బీనగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, యువత స్వయం ఉపాధితో తమ,తమ జీవన అభివృద్ధికి తోడ్పాటు అందించుకోవలని అన్నారు.ఈ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,నిర్వాహకులు ప్రసన్న కుమార్,శ్రీనివాస్ నాయకులు అనిల్ చౌదరీ,సతీష్ గౌడ్,రాఘవేందర్ రావు,మనోజ్,పోగుల రాంబాబు,కృష్ణా,శ్రీశైలం,కుంచాల రాంబాబు,మల్లారెడ్డి,లక్ష్మీపతి,భావన శ్రీనివాస్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.






# ఓటీటీలో కిరణ్ అబ్బవరం క

టాలీవుడ్ యువ హీరో కిరణ్ అబ్బవరం రీసెంట్‌గా క సినిమాతో ప్రేక్షకులను పలుకరించాడని తెలిసిందే. 1970 ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణగిరి గ్రామం నేపథ్యంలో సాగే పీరియాడిక్ థ్రిల్లర్‌గా పాన్ ఇండియా కథాంశంతో వచ్చిన ఈ చిత్రం ఈ మూవీ తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా రిలీజై హిట్ టాక్ తెచ్చుకుంది. ఈ మూవీని థియేటర్లలో మిస్సయిన వారి కోసం డిజిటల్ ఎంట్రీ అప్‌డేట్ వచ్చేసింది. ప్రస్తుతం క పాపులర్ ఓటీటీ ప్లాట్‌పాం ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ప్రేక్షకులకు అద్భుతమైన విజువల్ ఎక్స్‌పీరియన్స్ అందించేందుకు క డాల్బీ విజన్‌లో సందడి చేస్తుండటం విశేషం. ఈటీవీ విన్‌లో డాల్బీ విజన్‌లో స్ట్రీమింగ్ అవుతున్న తొలి సినిమాగా అరుదైన ఫీట్ నమోదు చేసింది క. ఇంకేంటి మరి డాల్బీ విజన్‌లో మీరూ చూసేయండి. సుజిత్-సందీప్ డైరెక్ట్ చేసిన ఈ చిత్రంలో 2018 ఫేం తాన్వి రామ్, గం గం గణేశా ఫేం నయన్ సారిక ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషించారు. వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కించిన ఈ మూవీకి శ్యామ్ సీఎస్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించాడు.

# పారడైజ్‌తో ప్రేక్షకుల ముందుకు నాని



సరిపోదా శనివారం సినిమా సక్సెస్‌తో ఫుల్ జోష్ మీదున్నాడు టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని. వీటిలో మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ దసరా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో నటిస్తోన్న2. హింస, రక్తపాతం, తుపాకులు. గ్లోరీ, ఒక మనిషి.. అంటూ ది ప్యారడైజ్ టైటిల్ లుక్ విడుదల చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్న ఈ మూవీకి సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. త్వరలోనే నాని సెట్స్‌లో జాయిన్ కాబోతున్నాడు. కాగా ఈ చిత్రంలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు మెయిన్ విలన్‌గా కనిపించబోతున్నాడట. అంతేకాదు మరో పాపులర్ తెలుగు యాక్టర్ కీ రోల్‌లో నటిస్తున్నాడని ఇన్‌సైడ్ టాక్. ఇంతకీ ఎవరా నటుడనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. ఇదే నిజమైతే సిల్వర్ స్క్రీన్‌పై మోహన్ బాబు-నాని పోరు ఎలా ఉండబోతున్నది సర్వత్రా ఉత్కంఠ రేకెత్తిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. హై ఎనర్జిటిక్ యాక్షన్ ప్యాక్‌డ్ రోల్‌లో కనిపించబోతున్నాడట. భారీ స్థాయిలో రాబోతున్న ఈ సినిమా హీరోయిన్, ఇతర వివరాలకు సంబంధించి మరిన్ని అప్‌డేట్స్ పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.




# తలైవా బర్త్‌డే గిఫ్ట్... జైలర్-2 షూటింగ్ షురూ..!

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్- కోలీవుడ్ దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ కాంబోలో వచ్చిన జైలర్ బాక్సాఫీస్ ఏ స్థాయిలో షేక్ చేసిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ సూపర్ హిట్ చిత్రానికి సీక్వెల్ జైలర్ 2 కూడా వస్తుందని తెలిసిందే. చాలా రోజుల తర్వాత ఆసక్తికర వార్త ఒకటి తెరపకి వచ్చింది. సీక్వెల్ షూటింగ్‌కు అంతా రెడీ అయినట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం. తాజా టాక్ ప్రకారం జైలర్ 2 ప్రోమో షూట్‌ను డిసెంబర్ 5న జరుపనున్నారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు తలైవా పుట్టినరోజు సందర్భంగా డిసెంబర్ 12న జైలర్ 2 ప్రోమోతోపాటు కూలీ న్యూ లుక్ పోస్టర్‌ను విడుదల చేసేందుకు రెడీ అవుతున్నట్టు సమాచారం. ఇదే నిజమైతే అభిమానులు, మూవీ లవర్స్‌కు పండగే అని చెప్పొచ్చు. జైలర్ 2 స్క్రిప్ట్ వర్క్ పూర్తయిందని ఇప్పటికే నెల్సన్ దిలీప్ కుమార్ క్లారిటీ ఇచ్చాడని తెలిసిందే. జైలర్ ఫస్ట్ పార్టులో రమ్యకృష్ణ, వినాయకన్, వసంత్ రవి , మోహన్ లాల్, శివరాజ్ కుమార్, తమన్నా కీలక పాత్రల్లో నటించారు. మరి వీరంతా సీక్వెల్‌లో కూడా ఉంటారా..? అనేది తెలియాల్సి ఉంది. దీనిపై మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. రజినీకాంత్ మరోవైపు లోకేశ్ కనగరాజ్ డైరెక్ట్ చేస్తున్న కూలీ సినిమాతో బిజీగా ఉన్నాడు. ఈ మూవీ 2025లో గ్రాండ్‌గా విడుదల కానుంది.

# 'గేమ్ ఛేంజర్' నుంచి 'నానా హైరానా'

చరణ్ హీరోగా రూపొందుతున్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ ఛేంజర్'. అనేక అంచనాల నడుమ తెలుగు .. తమిళ .. హిందీ భాషల్లో వచ్చే సంక్రాంతి సందర్భంగా జనవరి 10న విడుదలవుతుంది. చరణ్ - కియారా అద్వానీ జోడీ మధ్య కెమిస్ట్రీని స్టార్ డైరెక్టర్ శంకర్ ఎంత గొప్పగా తెరకెక్కించారోనని అభిమానులు, ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకు ఈ నిరీక్షణకు తెరపడింది. ఈ సినిమా నుంచి రొమాంటిక్ సాంగ్ విడుదలైంది. తెలుగులో 'నా నా హైరానా'.. హిందీలో 'జానా హైరాన్ సా'.. తమిళంలో 'లై రానా' అంటూ మెలోడీ ఆఫ్ ది ఇయర్‌గా ఈ పాట ప్రేక్షకులను సమ్మోహనపరుస్తోంది. ఈ పాటను తెలుగులో రామజోగయ్యశాస్త్రి రాయగా, తమిళంలో వివేక్, హిందీలో కౌశర్ మునీర్ రాశారు. ఈ పాటకు సంబంధించిన బీటీఎస్‌కు కూడా ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. మేకింగ్ విషయానికి వస్తే, శంకర్ తనకు తానే సాటి అని మరోసారి 'నా నా హైరానా' పాటతో నిరూపించుకున్నారు. న్యూజిలాండ్‌లో ఈ పాటను ఇప్పటివరకు ఎవరూ చిత్రీకరించని విధంగా 'రెడ్ ఇన్‌ఫ్రా' కెమెరాతో చిత్రీకరించారు. ఒక్కో సన్నివేశం ఒక్కో పెయింటింగ్‌లా విజువల్ బ్యూటీతో ఈ పాట మనసుని తేలిక పరుస్తోంది. మళ్లీ మళ్లీ చూడాలనుకునేంత గొప్పగా పాటలోని ప్రతీ ఫ్రేమ్ ఉంది. మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ఈ పాటను ఫ్యూజన్ మెలోడీగా ట్యూన్ చేశారు. సరిగమ మ్యూజిక్ పార్ట్‌నర్‌గా వ్యవహరిస్తోన్న 'గేమ్ చేంజర్' సినిమాలోని ఈ పాటను శ్రేయా ఘోషల్, కార్తీక్ పాడారు. బాస్కో మార్టిన్ కొరియోగ్రఫీని అందించారు.




# టీం అందరినీ మిస్ అవుతున్నా : రష్మిక

పుష్ప-2' షూటింగ్‌ను గత సోమవారం రోజున ముగించిన విషయం తెలిసిందే. దాదాపు రెండు సంవత్సరాలుగా సాగిన షూటింగ్‌కు ఆ రోజు గుమ్మడికాయ కొట్టేశారు. అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ పాన్ ఇండియా చిత్రం డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా షూటింగ్ తాలూకు జ్ఞాపకాలను తలచుకొని ఉద్వేగానికి గురైంది కథానాయిక రష్మిక మందన్న. షూటింగ్ చివరి రోజు ఇక తాను సెట్‌లోకి రాలేనని తెలిసి ఎమోషనల్‌గా ఫీలయ్యానని రష్మిక మందన్న తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో పేర్కొంది. 'నవంబర్ 25 నా జీవితంలో భావోద్వేగభరితమైన రోజు. షూటింగ్ చివరి రోజు అని తెలిసి చాలా బాధపడ్డాను. ఆఖరి రోజు ఓ స్పెషల్‌సాంగ్ షూట్ చేశాం. రాత్రి వరకూ సెట్‌లోనే ఉన్నా. గత ఐదేళ్లుగా ఈ టీమ్‌తో కలిసి ప్రయాణం చేస్తున్నా కాబట్టి అది సెట్‌లాగా అనిపించలేదు. అది నా ఇల్లులా మారింది. అప్పటివరకు సినిమా కోసం పడిన కష్టం, షూట్ సమయంలోని ఎన్నో జ్ఞాపకాలు ఒక్కసారిగా కళ్లముందు కదలాడాయి. షూటింగ్ పూర్తయిందనే సంతోషం ఓ వైపు, సెట్‌ను విడిచిపోతున్నానే బాధ మరో వైపు..ఇలా ఎన్నో భావోద్వేగాలతో నా మనసు నిండిపోయింది. టీమ్ అందరిని మిస్ అవుతున్నాననే బాధతో ఒక్కసారిగా కన్నీళ్లొచ్చాయి. నేను చాలా రోజుల తర్వాత ఏడ్చాను. అలా ఎందుకు ఫీల్ అయ్యానో అర్థం కాలేదు. గొప్ప టీమ్‌తో పనిచేసినప్పుడు వారితో తెలియని అనుబంధం ఏర్పడుతుంది. ఆ ఫీలింగే నన్ను కదిలించింది' అని రష్మిక తన పోస్ట్‌లో పేర్కొంది.



# వెన్నెల కిశోర్ 'శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్' టీజర్

టాలీవుడ్ కమెడియన్ వెన్నెల కిషోర్ డిటెక్టివ్ పాత్రలో వస్తున్న తాజా చిత్రం 'శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్'. 'చంటబ్బాయ్ తాలుకా' అనేది ఉపశీర్షిక. తాజాగా ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. రైటర్ మోహన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అనన్య నాగళ్ల హీరోయిన్‌గా నటించారు. శ్రీకాకుళంలో జరిగిన ఓ హత్య కేసులో పోలీసులకు కూడా అంతుచిక్కని రహస్యాల్ని ఓ లోకల్ గూఢచారి ఎలా ఛేదించాడన్నదే ఈ మూవీ కథ. టీజర్‌లో ఎప్పటిలానే వెన్నెల కిశోర్ తనదైన కామెడీ, డైలాగ్ డెలివరీ టైమింగ్‌తో ఆకట్టుకున్నారు. "అవుట్ లుక్ చూసి కాదు సార్.. అవుట్ పుట్ చూసి ఇవ్వండి. ఛాన్సిస్తేనే కదా చిరంజీవి మ్యాచో మెగాస్టార్ అయ్యారు", "ఈ క్రైమ్‌లో పాత్రధారి, సూత్రధారి, కపటధారితో పాటు ఓ మాయదారి కూడా ఉన్నాడు" అనే డైలాగులు టీజర్‌లో బాగున్నాయి. డిసెంబర్ 25న ఈ మూవీ విడుదల కానుంది.




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613